DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 23-04-2026

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు

3




పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



కన్నుల్లో వెలుగు... అడుగుల్లో అల్లరి... మాటల్లో ముద్దు... ఇంటి అంతా సందడిగా మార్చే ఒక చిన్నారి బాబు నవ్వు... ఒక్క క్షణంలోనే నిశ్శబ్దంగా మారిపోయింది. కోకాపేటలో జరిగిన ఈ విషాద ఘటన, ఒక కుటుంబాన్ని కాదు... మనసున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. మూడేళ్ల బాబు... నీటితో ఆడుకోవాలని అమాయకంగా పూల్ వైపు వెళ్లాడు. నీరు అంటే పిల్లలకు ఎంత ఇష్టం! ఆడుకుంటే సరదా, నవ్వులు, చిలిపితనం... కానీ ఆ సరదా ఒక్క క్షణంలోనే మృత్యువు ఒడిలోకి నెట్టేస్తుందని ఆ చిన్నారి ఎలా తెలుసుకుంటాడు? ఆడుకుంటూ అడుగులు వేసాడు... కానీ ఆ అడుగులు జీవితం నుంచి మరణం వైపు తీసుకెళ్తాయని ఎవరూ ఊహించలేదు.

# ఆడుకుంటూనే... అనంతలోకాలకు...

- స్విమ్మింగ్ పూల్ లో పడి మూడేళ్ళ చిన్నారి మృతి
- రాజపుష్ప ప్రోవిన్షియా అపార్ట్ మెంట్ లో దారుణం
- కోకాపేటలో విషాదం... కుటుంబంలో తీరని శోకం
- నీటితో ఆడుకోవాలని వెళ్లిన బాబు... తిరిగి రాలేదు
- ఒక్క క్షణం అజాగ్రత్త... ప్రాణాన్ని దూరం చేసింది



8

## అనుమతులు లేకుండానే న్యూ షైన్ హై స్కూల్ పేరుతో ప్రచారం?

NEW SHINE HIGH SCHOOL
NSHS
New Shine High School

- అడ్మిషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న డైరక్టర్లు?
- అనుమతులు ఉన్నాయో లేవో తేల్చి చెప్పని మండల విద్యాశాఖ అధికారి?
- మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే?

4

**బోనకల్,ఏప్రిల్ 22,(డీడీ9 వార్త):** కనీస అనుమతులు లేకుండా,అడ్మిషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.వివరాల్లోకి వెళ్తే బోనకల్ మండల కేంద్రంలో ఇటీవలే న్యూ షైన్ హై స్కూల్ పేరిట ఆ సంస్థ డైరక్టర్లు కరపత్రాలు ప్రింట్ చేసుకుని కొంతమంది ప్రైవేటు టీచర్లను వారి వెంట వేసుకొని, మా న్యూ షైన్ హై స్కూల్ లో చేర్పించండి అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



## రక్తదానం.. ప్రాణదానంతో సమానం..

రక్తదాన శిబిరం ను ప్రారంభించిన ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి..

5

## శంషాబాద్‌లో 'హైడ్రా' మెరుపు దాడి

- 90 కోట్ల విలువైన 9 ఎకరాల భూమి విముక్తి
- కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ వెలిసిన అక్రమ లేఅవుట్ ధ్వంసం
- ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి స్వాధీనం చేసుకున్న అధికారులు




8

## కాళేశ్వరం విషయంలో హైకోర్టు తీర్పు హర్షణీయం

- ప్రభుత్వానికి చెంపపెట్టు
- ఇకనైనా మరమ్మతులు చేపట్టాలి.
- బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్.



**మణుగూరు, ఏప్రిల్ 22 (డి డి 9వార్త)**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు బుధవారం వెల్లడించిన తీర్పు తో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్ర తేట తెల్లమయిందని బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలను తీర్చిన ఒక మహత్తర నిర్మాణం మాత్రమే కాదని, రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంజినీర్లు,మేధావులు కూడా ఈ ప్రాజెక్టును ప్రశంసించారని,అలాంటి ప్రాజెక్టును బద్నాం చేయడానికి కొన్ని శక్తులు కుట్రపూరిత ప్రయత్నాలు చేశాయన్నారు.

ఈ నేపథ్యంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ,కేసీఆర్ పై మచ్చ వేసేందుకు వివిధ ఆరోపణలు తెరపైకి తీసుకువచ్చి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమీషన్ ఏర్పాటు చేయడం,ఆ కమీషన్ నివేదికను ఆధారంగా చేసుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీబీఐ విచారణకు డిమాండ్ చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు.

అయితే, ఈ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రశంసనీయమని న్యాయస్థానం నిర్ణయాన్ని గౌరవిస్తూ,తెలంగాణ సమాజానికి, అలాగే కేసీఆర్ కు, హరీష్ రావు వంటి నాయకులపై చేసిన ఆరోపణలకు ప్రస్తుత ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలన్నారు.ఈ నేపథ్యంలో, హైకోర్టు తీర్పును గౌరవిస్తూ ప్రస్తుత ప్రభుత్వం, రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూర్చిన, రికార్డు పంటల ఉత్పత్తిని పెంచిన,ప్రజల దాహార్తిని తీర్చిన మరియు ఎన్నో విధాలుగా తెలంగాణ అభివృద్ధిలో భాగంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా బిజెపి మరియు కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని,ముమ్మాటికీ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు ప్రాణేశ్వరం అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గత ప్రభుత్వ పనితీరు తో పోటీ పడలేక,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక చేతులెత్తి ఇటువంటి కుట్రలకు తెరలేపిన అంతిమంగా న్యాయమే గెలిచిందని,ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెడితే మంచిదని, కుంగిన పిల్లర్ లను వెంటనే మరమ్మత్తులు చేపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## వ్యాసరచన పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం సాధించిన ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటనారాయణ

- రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం
- అభినందించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్

**డీ డీ 9 వార్త, ములుగు :**

అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ కమేమొరేషన్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొనే విధంగా వివిధ అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా వివిధ హోదాల పోలీసు అధికారుల కోసం వ్యాసరచన పోటీ నిర్వహించగా, “గ్రౌండ్ లెవల్ పోలీసింగ్ మెరుగుదలకు పోలీసు అధికారుల పాత్ర” అనే అంశంపై జరిగిన అధికారుల విభాగం పోటీలో ములుగు జిల్లా నుంచి ప్రస్తుతం ఎం టి ఓగా విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ సి హెచ్ .వెంకటనారాయణ ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయానికి గాను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేత ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్, ఐపీఎస్ గారు ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ గారిని అభినందించి, భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి



- టీజీఎస్పీడీసీఎల్ అధికారులతో సమావేశమైన
- ఆర్డబ్ల్యూఏ ఫెడరేషన్ సభ్యులు

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 22 డిడి 9 వార్త**

వేసవి తాపంతో నిత్యం విద్యుత్ కోతలు తలెత్తుతున్నాయని విద్యుత్ సమస్యల తలెత్తకుండా అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి అవసరమైన చోట అంతర్గత విద్యుత్ కేబుల్ వైర్లను ఏర్పాటు చేయాలనీ అన్నారు.సమస్యను త్వరగా పరిష్కరించాలని అల్కాపురి

ఆర్డబ్ల్యూఏ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీ అన్నారు.

ఈ సందర్భంగా అల్కాపురి మణికొండ ఆర్డబ్ల్యూఏ సభ్యులు పుప్పాలగూడ లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ అధికారులను కలిసి తమ సమస్యను వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే ఆయా ప్రాంతాల్లో పర్యటించి తమ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.సమాఖ్య సభ్యులు బాబురావు,శంకర్ దేవ్,డా. పి.అవినాష్,రామయ్య,పులి మల్లికార్జున రావు,శ్రీధర్ చకిలం,రాజు మాముల్ల, ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్వీఎన్ఎస్ శర్మ, మహేందర్ చారి తదితర కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆశయాల దిశగా ముందుకు

- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22 డిడి 9 వార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో మాజీ హోంశాఖ మంత్రి ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి అన్నారు.

పి.ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా బుద్వేల్ పీడీపీ చౌరస్తాలో స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా కార్తీక్ రెడ్డి హాజరై,ఇంద్రన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇంద్రారెడ్డి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. జిల్లా రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని,ప్రజా నాయకుడిగా విశేష గుర్తింపు సాధించారని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కూడా ఆయన చేసిన కృషి గుర్తుంచుకోవాల్సినదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి హోదాలో ప్రజలకు సేవలందించిన విషయాన్ని ఈ సందర్భంగా స్మరించారు. ఇంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాష్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- **పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు**
- **ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు**

**ఖమ్మం,ఏప్రిల్ 22,(డీడీ9 వార్త):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు.గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచందర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 25న హైదరాబాద్ లో జరిగే టీఆర్ఎస్ డి పార్టీ విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయండి

- **పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని.**
- **టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ పిలుపు..**

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 23:** ఈనెల 25 శనివారం రోజున హైదరాబాద్ సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశం మరియు టిఆర్ఎస్ (డి) పార్టీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, తరలిరావాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు భరోసా నిచ్చేలా తమ మేనిఫెస్టో ఉందని, అన్ని వర్గాల ప్రజలకు ఈ మేనిఫెస్టో అండగా ఉంటుందని చెప్పారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో రైతుల రక్షణ, యువకుల రక్షణ,మహిళా సంక్షేమం, ఆరోగ్య రక్షణ, ఉచిత విద్య, జయశంకర్ క్యాంటీన్స్ ఈ ప్రధాన మేనిఫెస్టో తో ప్రజల వద్దకు వెళ్తామని తోడేటి శంకర్ గౌడ్




చెప్పారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. 420 అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ, అలాగే ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉండి కూడా తెలంగాణకు ఏం చేయలేకపోతున్న బిజెపి పార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి(డెమొక్రటిక్ ) పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని అధికారంలోకి వస్తామని తోడేటి శంకర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మారముళ్ల మల్లన్న, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, తోడేటి స్వరూప, కండే కుమారస్వామి, శనిగారపు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఉచిత బ్యూటీషియన్ శిక్షణ పూర్తి

**డీ డీ 9 వార్త, ములుగు :** ములుగు జిల్లా లో, వేద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల ఉచిత బ్యూటీషియన్ శిక్షణ విజయవంతంగా పూర్తి అయింది. ఈ శిక్షణలో స్థానిక మహిళలకు థ్రెడింగ్, ఫేషియల్, హెయిర్ కేర్, మేహందీ మరియు బ్యూటీ సంబంధిత ప్రాథమిక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వబడింది. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లును సంస్థ అధ్యక్షుడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జనార్ధన్ నోముల మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు సర్టిఫికెట్లు అందుకున్న అభ్యర్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఉచితంగా శిక్షణ ఇచ్చి తమకు ఉపాధి మార్గం చూపించే శిక్షణ ఇచ్చి న సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మరియు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.






# ములుగు మండలంలో నూతన రోడ్లు నిర్మించాలి

**డీ డీ 9 వార్త, ములుగు :** మండలంలోని నూతన రోడ్ల అయిన జగ్గన్నగూడ నుండి ఊటాయిరాంపూర్ వరకు. కొత్తూరు యాపల గడ్డ నుండి పొట్లాపూర్ వరకు. పొట్లాపూర్ నుండి కోనాపూర్ కొండాపూర్ కు. కన్నయ్య గూడెం నుండి లక్నవరం కట్ట వరకు. పంచాయతి కలపల్లె నుండి కన్నయ్య గూడెం వరకు. పత్తిపల్లి నుండి మూడు చుక్కల పల్లి వరకు. మదనపల్లి నుండి రామచంద్రాపూర్ వరకు. మదనపల్లి నుండి రామచంద్రాపూర్ వరకు. 10 నూతన రోడ్ల నిర్మించాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. వరి ధాన్యం మొక్కజొన్న ఆయా సెంటర్లో మిల్లర్లతో చర్చించి వెంటనే కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా ప్రభుత్వ నష్టపాణి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనిచో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ ధర్నా వినతిపత్రం కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ముత్యాలరాజు. మండల కమిటీ సభ్యులు మంకిడి కృష్ణయ్య. భూక్యాపురం సింగ్. మామిడి నటరాజ్ గుడి మీద సదయ్య నారాయణ సింగ్ డి రామకృష్ణ ధన్సింగ్ వి రమేష్ తిరుపతి పోతయ్య సమ్మయ్య స్వామి నువ్వు నాతో సాంబు బి రతన్ సింగ్ మంజు నాయక్. పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెతో అల్లకల్లోలమైన రవాణా వ్యవస్థ

- **ప్రైవేట్ వాహనాల రెట్టింపు చార్జీలకు బలైతున్న ప్రజలు**
- **ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలు**
- **బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న**




**డీ డీ 9 వార్త, ములుగు ఏప్రిల్ 22:** రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా సామాన్య ప్రజల జీవితం పూర్తిగా అస్తవ్యస్తమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఆధారమైన ప్రభుత్వ రవాణా వ్యవస్థ స్తంభించిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఉచిత బస్సు కారణంగా ఇబ్బందులు పడ్డ ప్రైవేట్ వాహనదారులు

ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకున్న ప్రైవేట్ టాక్సీలు, ఆటోలు ప్రజలపై బలమైన భారం మోపుతున్నాయని జంపన్న మండిపడ్డారు. హనుమకొండ నుంచి ములుగు వరకు రూ.150, ఎటునాగారం వరకు రూ.300, మంగపేట వరకు రూ.400 వరకు వసూలు చేస్తున్నారు. ప్రజలకు ఈ స్థితి రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అని భూక్య జంపన్న అన్నారు.“ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలే మిగిలాయి తప్ప ఉపశమనం కనిపించడం లేదు” అని జంపన్న ఘాటుగా విమర్శించారు. ఆర్టీసీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలను పట్టించుకోని నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రజలు రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్లడమే భారంగా మారిందని, రవాణా లేక ఇళ్లలోనే ఇరుక్కుపోయే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆర్టీసీ సమ్మెను పరిష్కరించాలి. ప్రజల సమస్యలను విస్మరించే పాలన కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరిస్తూ, తక్షణమే చర్యలు తీసుకుని రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

# అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్పించకండి

- 4హై స్కూల్స్,2ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే అనుమతులు
- మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య



**బోనకల్,ఏప్రిల్ 22,(డీడీ9 వార్త):** మండలంలో అనుమతులు లేని పాఠశాలల్లో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించవద్దని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు,ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మండలంలో కేవలం 4హై స్కూల్స్ మాత్రమే అనుమతులు ఉన్నాయని తెలిపారు,అందులో 1.చైతన్య విద్యాలయం,2. జాకోబ్ గాప్ స్కూలు,3. సెయింట్ మేరీస్ 4.షైన్ హై స్కూల్ లతో పాటు రెండు ప్రాథమిక పాఠశాలలు అందులో 1.ఎస్ఎస్ఎస్ స్కూల్, 2.వాణి విద్యాలయం లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు.అనుమతి లేకుండా పలు పాఠశాలలు అడ్మిషన్లు చేసుకుంటున్నట్లు సమాచారం ఉందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ అనుమతులు ఉన్న పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు.నూతనంగా ప్రారంభించే పాఠశాలలు,పాఠశాల బోర్డులు ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



# దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

- మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసిన
- బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 22 డిడి 9 వార్త** రాజేంద్రనగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పరపల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. మంగళవారం తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నైలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఖర్గే,దక్షిణ భారతదేశానికి ప్రధాని నరేంద్ర మోదీ ఎటువంటి సహాయం చేయలేదని విమర్శించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. అంతేకాకుండా ప్రధానమంత్రిని టెర్రరిస్టుగా వర్ణిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు ఖర్గే వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్,భారత్ మాతాకి జై అంటు నిరసన తెలిపారు. గతంలో కూడా కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఖర్గే బీజేపీ నాయకులను విషపూరిత పాములతో పోల్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్, నారాయణఖేడ్ జిల్లా ఇన్‌చార్జ్ బాల్ రెడ్డి హాజరయ్యారు.మహిళా మోర్చా నేత వనిత రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు బాబురావు,శ్రీకాంత్ రెడ్డి, బండారి బాలకృష్ణ, తిరుమలేష్, సరిత రెడ్డి,అంబికా,పద్మావతి,

తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం

- సిపిఐ(ఎం ఎల్) 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజన్న పిలుపు.



**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 23:** మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ (ఎం ఎల్) 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం వద్ద ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ (ఎం ఎల్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యదర్శి కే రాజన్న జెండాను ఆవిష్కరించడం జరిగింది. అంతరం అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న సభ నుద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచంలో మార్క్సిజంపై ఎన్నడులేే దాడులు జరుగుతున్నాయని మన దేశంలో పాలకవర్గ పార్టీలు బి జే పీ ఫాషిస్ట్ నరేంద్ర మోడీ ప్రజలు పై కమ్యూనిస్టు విప్లవకారులపై దాడులను కొనసాగిస్తుందని ఆయన అన్నారు.దేశం లో ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టిన రోజు గా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడి దారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛలో 150 స్థానంలో ఉన్నదని యుఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సభకు సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, కొల్లూరి మల్లేశం,ఎం దుర్గయ్య, మేరుగు చంద్రయ్య, జీ మల్లేశం, బతుకుల రాజన్న,ఎం కొమరయ్య,ఏ తిరుపతి, కే ఎల్లయ్య,ఎస్ తిరుపతి,ఎస్ ప్రసాద్, ఎడ్ల రవికుమార్,పోగుల శేఖర్, వి మల్లేశం,గుండు రాజయ్య, బి ఆనంద్,పోచయ్య,ప్రభాకర్,ఐ సాంబయ్య, జె భానేష్, ఈ బాబు.తదితరులు పాల్గొన్నారు.

# నేతకానీ జాతి బిడ్డాలు కాంగ్రెస్ పార్టీ ని నమ్మకండి

- దళిత రత్న డా. జాడి రామరాజు నేత



**డీ డీ 9 వార్త, ములుగు :** ఏప్రిల్ 22 బుధవారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో దళిత రత్న మాజీ ఎంపీపీ డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ నేతకానీ జాతి బిడ్డలు విషసర్పం ను నమ్మిన మంచిదే కానీ కాంగ్రెస్ పార్టీ ని నమ్మకూడదు అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ 1947 స్వాతంత్ర్యము వచ్చిన నాటి నుండి నేటి వరకు నేతకానీ జాతిని మనుగడ లేకుండా చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తున్నది కానీ నేతకానీ జాతి బిడ్డలను ఎంపీపీ జడ్పీటీసీ లు గా కూడా కాంగ్రెస్ పార్టీ నేతకానీ జాతిని గుర్తించలేదని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా నేతకానీ జాతి బిడ్డలు మీరు అలోచించి అర్థం చేసుకోండి మన జాతి మనుగడ కోసం కాంగ్రెస్ పార్టీ ని వదలండి మన జాతి మనుగడ కోసం పోరాటం చెయ్యడానికి ముందుకు రావాలని అన్నారు. అదే విదంగా ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ వరంగల్ ఖమ్మం పరిహారక ప్రాంతాలలో నేతకానీ జాతి 15లక్షల పై జనాభా కలిగిన జాతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తుకు రాలేదు కానీ గడ్డం వెంకటస్వామి వివేక్ ఫ్యామిలీ మాత్రమే కాంగ్రెస్ గుర్తున్నదా అన్నారు. అదేవిదంగా మన జాతిని గుర్తించని కాంగ్రెస్ కు మద్దతుగా ఉండడం కన్నా మన జాతిని గుర్తించే విదంగా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రము లో 15లక్షల కు పైన ఉన్నా జనాభాను లక్షకు కుదించిన కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపీతం చేస్తూనే మనజాతి మనుగడ కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటం చెయ్యడానికి ముందుకు రావాలని అన్నారు. అదేవిదంగా భారత దేశం లోని అన్ని కులాలకు మతాలకు స్వాత్రంతం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానీ తెలంగాణ లో కానీ కాంగ్రెస్ పార్టీ 15లక్షల జనాభా కల్గిన జాతినే కనుమరుగయ్యే విదంగా చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఖతం చెయ్యండి జాతి మనుగడ కోసం ముందుకు రావాలని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నా నేతకానీ జాతి బిడ్డలు ఆలోచించుకోండి. విషసర్పం ను నమ్మిన మంచిదే కానీ కాంగ్రెస్ పార్టీ ని నమ్మకుండా జాగ్రత్త పడాలని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా నేతకానీ జాతి లో ఉన్న మేధావులు పత్రిక మిత్రులారా మన జాతి మనుగడ కోసం పార్టీ లకు అతీతంగా పోరాటం చెయ్యడానికి అందరు కలిసి కట్టుగా ముందుకు రావాలని దళిత రత్న మాజి ఎంపీపీ డా. జాడి రామరాజు నేత అన్నారు.

# అనుమతులు లేకుండానే న్యూ షైన్ హై స్కూల్ పేరుతో ప్రచారం?

- అడ్మిషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తప్పదోవ పట్టిస్తున్న డైరక్టర్లు?
- అనుమతులు ఉన్నాయో లేవో తేల్చి చెప్పని మండల విద్యాశాఖ అధికారి?
- మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే?




**బోనకల్,ఏప్రిల్ 22,(డీడీ9 వార్త):** కనీస అనుమతులు లేకుండా,అడ్మిషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.వివరాల్లోకి వెళ్తే బోనకల్ మండల కేంద్రంలో ఇటీవలే న్యూ షైన్ హై స్కూల్ పేరిట ఆ సంస్థ డైరక్టర్లు యరమల సంజీవరెడ్డి,రవీంద్రా రెడ్డిలు కరపత్రాలు ప్రింట్ చేసుకుని కొంతమంది ప్రైవేటు టీచర్లను వారి వెంట వేసుకొని,మీ పిల్లలను మా న్యూ షైన్ హై స్కూల్ లో చేర్పించండి అంటూ ప్రచారం నిర్వహిస్తు,కొత్త అడ్మిషన్లు రాస్తున్నట్లు పలు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు మీడియాకు తెలియజేశారు,న్యూ షైన్ హై స్కూల్ కరపత్రంపై ఎలాంటి అనుమతులు లేకుండా ఉండటం ఆశ్చర్యకరం, మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ తల్లిదండ్రులను మాయమాటలతో మోసం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఇలాంటి వారిపై మండల విద్యాశాఖ అధికారి,జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రచారాన్ని అడ్డుకోవాలని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. లేనియెడల అమాయక తల్లిదండ్రుల వద్ద నుంచి అనుమతులు లేని స్కూలు పేరిట అడ్మిషన్ల పేరుతో డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందని ఆరోపిస్తున్నారు.ఇదే విషయమై డీడీ9 వార్త మండల విద్యాశాఖ అధికారి వివరణ కోరేందుకు చరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం,ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి ఇలాంటి వారిపై చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులకు అండగా నిలవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నేడు మణుగూరులో జరిగే పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలి..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు..

**మణుగూరు. ఏప్రిల్ 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి నేడు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఒక



ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మంత్రి గారి పర్యటనను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ఉదయం 07:30 గంటలకు తొగ్గూడెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

ఉదయం 08:00 గంటలకు లంకమల్లారంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస విద్యాలయం (Telangana Tribal Welfare Residential Educational Institutions Society TTWREIS) లో రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన "డార్మిటరీ బ్లాక్"ను ప్రారంభోత్సవం చేస్తారు.అనంతరం లంకమల్లారం గ్రామం నుండి తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల (TTWRJC) వరకు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న బి.టి. రోడ్డు (BT Road) పనులకు శంకుస్థాపన చేస్తారు. "ప్రభుత్వం చేపడుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలి" అని ఆయన అన్నారు.

మణుగూరు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న మంత్రి పొంగిలేటి గారికి ఘనస్వాగతం పలికేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# టీ పార్క్ ను ప్రారంభించిన : శివ శంకర్ గౌడ్

- యువత స్వయంకృషితో ఎదగాలి

**నందిగామ 22 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి**

నందిగామ మండల పరిధిలోని చేగురు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో కాన్హ శాంతి వనం రోడ్డులో ఏర్పాటు చేసిన టీ పార్క్‌ను మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. అన్నారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టీ పార్క్ గ్రామ ప్రజలకు విశ్రాంతి, స్నేహితులతో సమావేశాలకు అనువైన ప్రదేశంగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన



నాయకులు గ్రామంలో ఇటువంటి సౌకర్యాలు పెరగడం అభివృద్ధికి సంకేతమని పేర్కొన్నారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగూర్ ఉపసర్పంచ్ ఆవుల శివ శంకర్, వెంకమ్మగూడ ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు యం భాస్కర్ గౌడ్, గొల్లపల్లి స్వప్న విజయ్, రాజు, మాజీ వార్డ్ సభ్యులు గుండాల వేణుగోపాల్, పబ్బే రవితేజ, పసుల పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం రాజు గౌడ్, చేవెళ్ల రాజయ్య, అన్నారం నరసింహ గౌడ్, పెబ్బే నరేందర్, ఎం గణేష్ గౌడ్, నరేందర్, పబ్బే మల్లేష్, ఇ పాండు, ఎం కిరణ్ గౌడ్, విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్‌ను స్థానిక నాయకులు, గ్రామస్తులు అభినందించారు.



# రక్తదానం.. ప్రాణదానంతో సమానం..

- రక్తదాన శిబిరం ను ప్రారంభించిన ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి..
- 21 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు .

**ఏప్రిల్ 22 డిడి9 వార్త వెంకటాపురం.**

"అమ్మ జన్మనిస్తే.. మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదిస్తుంది" అని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొప్పుల మురళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రంగరాజాపురం కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

**మిత్రుల జ్ఞాపకార్థం మానవత్వం..**

దివంగత మిత్రులు శ్రీకాంత్, తుమ్మ కార్తిక్, కోడిరెక్కల అన్వేష్, రాయవరపు ప్రకాష్ జ్ఞాపకార్థం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని గర్భిణీ స్త్రీలు, తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న చిన్నారులకు అత్యవసర సమయాల్లో రక్తం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా కొప్పుల మురళి మాట్లాడుతూ.. వేసవి కాలంలో బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలు తగ్గి రోగులు ఇబ్బంది పడుతున్న తరుణంలో యువత ఇలా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో యువకులతో పాటు మహిళలు సైతం స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం వారిలోని సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన 21 మంది దాతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లను అందజేసి వారిని సత్కరించారు.

ఈ సేవా కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశిష్, ల్యాబ్ టెక్నీషియన్ పార్థు, ట్రస్ట్ సభ్యులు కిరణ్, నాగార్జున, భార్గవ్, మహేష్, నిర్మల, రంగరాజాపురం కాలనీ యూత్ , ఆశా వర్కర్లు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అధర్మం ముందు ధర్మం గెలిచింది

- హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు గట్టి చెంపపెట్టు !

**డి డి 9 వార్త, ములుగు :**

ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే ఇవ్వడంతో, ఈ రాజకీయ కక్షసాధింపు చర్యకు ఎదురు దెబ్బ తగిలింది ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్లక్ష్యంతో రైతులకు నష్టమయ్యింది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, నీటి సమస్యలను పరిష్కరించాలి ఆయన తెలిపారు.

రైతుల సంక్షేమం కంటే రాజకీయ క్రీడలు ముఖ్యమనే భావన లేకుండా రైతుల కోసం నిలబడాలి ఆయన ప్రభుత్వానికి సూచించారు. భారత రాజ్యాంగం, చట్టాలు మనకు మార్గనిర్దేశకాలు. ఈ తీర్పు వాటి విలువను మరోసారి రుజువు అయిందని తెలిపారు. కేసీఆర్ గారి పాలనలో ఎటువంటి తప్పు జరగలేదని స్పష్టం అయ్యింది ! కాబట్టి, ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి,ములుగు కౌన్సిలర్లు, బైకానీ సునీత ఓదెలు, దొడ్డపల్లి రఘుపతి, ముంజల బిక్షపతి, కాకి పురుషోత్తం, దూడబోయిన శ్రీనివాస్, అనుమాల సురేష్, అప్పాజీ ఐలయ్య, లైసెట్టి రవి రామన్, వాంకుడోతు రాందాస్, అబ్బాపూర్ ఉప సర్పంచ్ అన్న తిరుపతి, పాడియా చంటి, సోషల్ మీడియా నాయకులు నాజర్ ఖాన్, కవ్వంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక శ్రీమంతాలు మరియు అక్షరాభ్యాసాలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..

- అంగన్వాడీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. ఏప్రిల్ 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు ఐసిడిఎస్ (ICDS) ప్రాజెక్టు పరిధిలో గల సమితి సింగారం సర్కిల్ లో పోషణ అభియాన్ (పక్వాడ) కార్యక్రమం బుధవారం నాడు సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కలబోయిన మాధవరావు మరియు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ గార్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమితి సింగారం సర్కిల్ పరిధిలోగల గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు మరియు చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని దానిని సకాలంలో గర్భిణీలకు అందివ్వాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. అలాగే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అంగన్వాడీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని త్వరలో మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, బిరుదురాజుల శ్రీదేవి, వాంకుడోత్ నాగేంద్రబాబు మరియు అంగన్వాడి సూపర్వైజర్ జె హేమావతి,అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మం గెలిచింది...కక్ష రాజకీయాలకు చెక్: పల్లా

జనగామ,ఏప్రిల్ 22(డిడి 9వార్త )
బ్యూరో



జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పుతో రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయని, చివరకు ధర్మమే గెలిచిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర నిర్మాణమని, ఒక్క మెడిగడ్డ ఘటనతో మొత్తం ప్రాజెక్ట్‌ను విమర్శించడం తగదన్నారు. 16 సంస్థల అనుమతులు, ఆర్థిక సంస్థల పరిశీలనల తర్వాతే నిర్మాణం జరిగిందని తెలిపారు.

రెండున్నరేళ్లుగా మరమ్మతులు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించిన ఆయన, కుంగిన స్తంభాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టి రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# వాహనాల వేలం పాటలు

డీ డీ 9 వార్త, ములుగు :

స్టేషన్ ములుగు ఆవరణలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ములుగు పరిధిలో వేరువేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉన్నది ఉన్నట్లుగా వేలం వేయబడును ఇట్టి వాహనాల వేలంలో పాల్గొనేవారు ధరావత్తుగా 50% అప్సెట్ ప్రైస్ చెల్లించి వేలంలో పాల్గొనవలెను. వేలంలో వాహనం పొందిన వారు అదే రోజు మిగిలిన మొత్తము చెల్లించి వాహనము తీసుకుని వలెను. స్క్రాప్ వెహికల్స్ ను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లవలెను. వేలంలో వాహన పొందిన వారు తగిన జీఎస్టీను చెల్లించవలసి ఉంటుంది. ఇట్టి వాహనాల వేలం ను 23.04.2026 న మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లా ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి భూపాలపల్లి జిల్లా గారి సమక్షంలో జరుపబడును.

# మణుగూరు సింగరేణి ప్రాంతానికి గ్యాస్ సరఫరా పై ప్రత్యేక దృష్టి

మణుగూరు. ఏప్రిల్ 22
(డి డి 9వార్త )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియా సింగరేణి ప్రాంతానికి గ్యాస్ సిలిండర్ ల పంపిణీ రవాణా ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా మెరుగుపడుతుంది. ఇటీవల ఏర్పడిన. గ్యాస్ సంక్షోభం వల్ల మణుగూరు సింగరేణి ఏరియా కు డొమెస్టిక్ సిలిండర్లు , కమర్షియల్ సిలిండర్లు సరఫరా సక్రమంగా లేకపోవడంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్యాస్ కొరత వల్ల మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 క్యాంటీన్ నందు తినుబండారాల పరిమితిని కూడా యాజమాన్యం తగ్గించింది ఏరియాకు గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందుల పై మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. డొమెస్టిక్ సిలిండర్లు తో పాటు కమర్షియల్ సిలిండర్లు సరఫరా సక్రమంగా చేయాలని కోరుతూ కార్మికులు వారి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను, బాధలను వ్యక్త పరుస్తు కొత్తగూడెం సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ కె దేవదాస్ కు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఇటీవల వినతి పత్రం రూపంలో పొందు పరచి అందించడం జరిగింది. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి, ఏరియాలో కార్మికుల కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందుల పై డివిజనల్ మేనేజర్ కె దేవదాస్ ప్రత్యేక దృష్టి సారించడం తో ఏరియాలో ఇప్పుడిప్పుడే మెల్ల, మెల్లగా గ్యాస్ సిలిండర్ ల సరఫరా మెరుగు పడుతుంది. కమర్షియల్ సిలెండర్ ల సరఫరా కూడా మంగళవారం నుంచి ప్రారంభం కావడం జరిగింది. కమర్షియల్ సిలెండర్ లు రావడంతో మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 క్యాంటీన్ సేవలు మెల్లిగా గాడిలో పడుతున్నాయి. కమర్షియల్ సిలిండర్లు సరఫరా తో క్యాంటీన్ మెనూ పాత పద్ధతిలో కొనసాగింపు పై గని వెల్ఫేర్ ఆఫీసర్ వంశీ సాధ్యసాధ్యాల పై ప్రత్యేక దృష్టి సారించారు. గ్యాస్ సిలిండర్ ల పంపిణీ ఇదే విధంగా కొనసాగితే ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 క్యాంటీన్ నందు యదావిధిగా క్యాంటీన్ సేవలు కొనసాగే అవకాశం ఉంది. మణుగూరు ఏరియా గ్యాస్ కొరతను తీర్చడంలో ప్రత్యేక దృష్టి సారించిన కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ కె దేవదాస్ కు కార్మికులు పడుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఏరియాకు గ్యాస్ సరఫరా పంపిణీ కావడానికి కృషి చేసిన మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కు ఏరియా కార్మికులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.





# జనగామలో రజక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

- ఎస్సీ రిజర్వేషన్ సాధనకై ఐక్యంగా పోరాడాలి
- టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక

జనగామ,ఏప్రిల్ 22(డిడి 9వార్త )
బ్యూరో

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో జనగామ జిల్లా నుండి గెలుపొందిన రజక ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు.

జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ న్యాయమైన డిమాండ్ సాధన కోసం క్షేత్రస్థాయిలో ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రజక వర్గానికి చెందిన ప్రతినిధులు విజయం సాధించడం ఆనందకరమని పేర్కొన్న ఆయన, రాజకీయ అధికారం ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గెలిచిన ప్రజాప్రతినిధులు తమ వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

"రజకులు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, శాసనకర్తలుగా ఎదిగి తమ హక్కులను సాధించుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం నాయకులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి పోలసా అశోక్, MRPS రాష్ట్ర కార్యదర్శి రాగల్ల ఉపేందర్,మున్సిపల్ కౌన్సిలర్లు,మామిడాల రజిత వివిధ గ్రామాల సర్పంచులు, లోకుంట్ల క్రాంతి కుమార్ యామంకి రజిత, ఎదునురి వీరన్న ఉల్లెంగుల సందీప్ వెంకటేష్, యామంకి ఎలందర్ మైలారపు ఆంజనేయులు కుమార్ వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో రజక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 'అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు'

జనగామ ఏప్రిల్ 22(డిడి 9వార్త )
బ్యూరో



జనగామ జిల్లాలోని ప్రముఖ కవులు , కళాకారులు కలసి ఏర్పాటు చేసిన కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇచ్చే ప్రతిష్టాత్మక 'అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు' ను ఈ ఏడాది యువ నాయకుడు, సామాజిక కార్యకర్త మంగళంపల్లి రాజుకు ప్రకటించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ సాదిక్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య సమర కాలంలో రజాకార్ల అరాచకాలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహమ్మద్ అబ్దుల్ నబీ సాబ్ త్యాగాన్ని స్మరిస్తూ, సామాజిక రంగంలో విశేషకృషి చేసిన వారికి ఈ అవార్డును ప్రదానం చేయడం జరుగుతోంది. అబ్దుల్ నబీ సాబ్ కుటుంబం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, వారి వారసత్వాన్ని గౌరవించడమే ఈ అవార్డు ముఖ్య ఉద్దేశమని సాదిక్ అలీ పేర్కొన్నారు. ఈ ఏడాది అవార్డుకు ఎంపికైన మంగళంపల్లి రాజు గారు 2007 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009 మలిదశ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకుడిగా పోరాడి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. 2015లో 'సేవ్ జనగామ' ఆధ్వర్యంలో జనగామ జిల్లా సాధన కోసం నిరంతర పోరాటం చేసి, జిల్లా ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం సోషల్ వాయిస్ ఫౌండేషన్ ద్వారా మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం మరియు బాలల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. మంగళంపల్లి రాజు చేసిన సామాజిక సేవలను గుర్తించి, సాదిక్ ఫౌండేషన్ ఈ గౌరవాన్ని ఆయనకు అందజేస్తోంది. త్వరలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డులు ఆదివారం రోజున ప్రదానం చేసినప్పటికీ ఆ రోజున మంగళంపల్లి రాజు అందుబాటులో లేనందున కవులు కళాకారుల ఐక్య వేదిక కార్యాలయంలో నిన్న కల్నల్ Dr బిక్షపతి గారి చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు ప్రజా గాయకుడు G కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వర చారి, కోశాధికారి నరసింహ చారి, సభ్యులు సదానందం, సాయి, మనోజ్ కుమార్, లక్ష్మణ్, పాల్గొన్నారు..

# మణుగూరులో గులాబీ జెండా రెపరెపలు..

- నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రేగా.
- నూతనోత్సాహంతో కదంతొక్కిన కార్యకర్తలు..




మణుగూరు. ఏప్రిల్ 22
(డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని సీతారామ థియేటర్ ఎదురుగా నూతనంగా నిర్మించిన BRS పార్టీ మండల & పట్టణ కార్యాలయం బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రారంభ వేడుకలతో మణుగూరు మండలం మొత్తం గులాబీ మయం అయింది. బాణాసంచా టపాసులతో ఆకాశం దద్దరిల్లిపోయింది. కేసీఆర్ గారి పాటలతో, నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది!. వందల సంఖ్యలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. "రేగన్నే మా బలం... రేగన్నే మా నమ్మకం" అంటూ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తో పాటు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, అడపా అప్పారావు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, అక్కి నరసింహారావు,నుకారపు రమేష్,ముత్యంబాబు, ఎడ్ల శ్రీనివాస్, వేల్పుల, సురేష్ , గువ్వ రాంబాబు, పాకాల రమాదేవి,చంద్రకళ పాల్గొన్నారు.

# గ్రామంలో క్షుద్ర పూజల కలకలం..

- గుప్త నిధుల కోసమేనా..?



**ఏప్రిల్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం బోదాపురం గ్రామ శివారున మంగళవారం రాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఊరి చివర ప్రాంతంలో అనుమానుస్పదంగా ఈ పూజలు నిర్వహించినట్లు సమాచారం. గుప్తనిధుల కోసం కొందరు ఈ పూజలు నిర్వహించినట్లు గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందో ళన నెలకొన్నాయి. రాత్రి వేళల్లో జరిగే ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈదురుగాలుల తాకిడి...పస్రాలో విద్యుత్ అంతరాయం, ఇళ్లలో నష్టం

**గోవిందరావుపేట, ఏప్రిల్ 22 ( డి డి 9 వార్త)**

మండలంలో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి బలమైన ఈదురుగాలులు వీచడంతో పస్రా గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో సమ్మక్క,సారలమ్మ వాటర్ ప్లాంట్ సమీపంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగిలి విద్యుత్ సమస్యలు తలెత్తాయి. దీంతో సమీపంలోని ఇళ్లలో సీలింగ్ ఫ్యాన్లు కాలిపోవడం, మొబైల్ చార్జర్లు పేలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వీధి లైట్లు సైతం దెబ్బతిని పనిచేయకుండా పోవడంతో వీధి అంతా అంధకారంలో మునిగిపోయింది. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, నల్లటి మబ్బులు, ఈదురుగాలులతో వర్ష సూచనలు కనిపించడంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించారు. దెబ్బతిన్న లైన్లను మరమ్మతు చేసి, తక్షణమే విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.సమస్యపై వెంటనే స్పందించిన విద్యుత్ శాఖపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# పాలాయిగూడెంలో పేద వృద్ధురాలి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్ట్ అండ

**మంగపేట ఏప్రిల్ 22డీడీ 9 వార్త**

పాలాయిగూడెం గ్రామానికి చెందిన జక్క కాంతమ్మ అనే పేద వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ సహృదయంతో ముందుకు వచ్చి దశదిశ కర్మల నిర్వహణ కోసం 50 కిలోల బియ్యం, 6 కిలోల నూనె క్యాన్‌లను అందజేశారు.

ట్రస్ట్ ముఖ్య సలహాదారుడు జై భీమ్ రామ్మోహన్ చేతుల మీదుగా ఆ సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జక్క నరసింహారావు, కరకపల్లి నరసింహారావు, కట్ట నాగేంద్ర బాబు, తెల్ల రాజ్‌కుమార్, జక్క సంజయ్ తదితరులు పాల్గొన్నారు.






# శంషాబాద్‌లో 'హైడ్రా' మెరుపు దాడి

- 90 కోట్ల విలువైన 9 ఎకరాల భూమి విముక్తి
- కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ వెలిసిన అక్రమ లేఅవుట్ ధ్వంసం
- ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి స్వాధీనం చేసుకున్న అధికారులు
- అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22 డిడి 9 వార్త**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎయిర్పోర్ట్ కాలనీలో కబ్జాదారుల చెరలో ఉన్న రూ.90 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా బుధవారం విజయవంతంగా స్వాధీనం చేసుకుంది.సుమారు 9.05 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్లో రూ.90కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండలం, ఎయిర్పోర్ట్ కాలనీ సర్వే నంబర్ 626/2లో మొత్తం 176.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.ఇందులో 166 ఎకరాలను అటవీ శాఖ అభివృద్ధి సంస్థకు కేటాయించగా,మిగిలిన 9.05 ఎకరాల భూమిపై వివాదం నెలకొంది.ఈ స్థలాన్ని నిజాం కాలం నాటి 'సీఎస్ 14' భూములుగా పేర్కొంటూ కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు.ప్రస్తుతం ఈ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.విచారణ ముగిసే వరకు భూమి స్వరూపాన్ని మార్చకూడదని,ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హైకోర్టు స్పష్టమైన 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఉత్తర్వులు ఇచ్చింది.

**కోర్టు తీర్పును ధిక్కరించి ఆక్రమణలు**

హైకోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ అనే వ్యక్తి ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు.భూమిని చదును చేసి,ప్రీకాస్ట్ ప్రహరీ నిర్మించి అక్రమంగా లేఅవుట్‌గా మార్చేశాడు. అంతేకాకుండా, అమాయక ప్రజలకు ఇంటి స్థలాలుగా విక్రయించేందుకు కూడా యత్నించినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై రంగారెడ్డి కలెక్టర్,శంషాబాద్ మున్సిపల్ అధికారులకు 'ప్రజావాణి'లో స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి.

**రంగంలోకి హైడ్రా - రికవరీ పక్కా**

రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, 1905 భూ ఆక్రమణ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చినా ఆక్రమణదారుడు వెనక్కి తగ్గలేదు.దీంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు హైడ్రాకు లేఖ రాశారు. రంగంలోకి దిగిన హైడ్రా బృందం బుధవారం భారీ ఆపరేషన్ చేపట్టింది. అక్రమంగా నిర్మించిన ప్రీకాస్ట్ ప్రహరీ,పోర్టబుల్ కంటైనర్, నిర్మాణాలను నేలమట్టం చేసింది. 9.05 ఎకరాల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ (కంచె)ఏర్పాటు చేసింది.

ఇది ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరిస్తూ బోర్డులను పాతారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో జరిగిన ఈ ఆపరేషన్‌తో కబ్జాదారుల గుండెల్లో వణుకు మొదలైంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో హైడ్రా రాజీపడబోదని అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

"కోర్టు స్టే"ఉందనే ధీమాతో భూమిని విక్రయించేందుకు ప్రయత్నించే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వ రికార్డులను పరిశీలించకుండా భూములు కొని మోసపోవద్దని, అధికారులు హెచ్చరించారు.

# ఆడుకుంటూనే... అనంతలోకాలకు...

- స్విమ్మింగ్ పూల్ లో పడి మూడేళ్ళ చిన్నారి మృతి
- రాజపుష్ప ప్రొవిన్షియా అపార్ట్‌మెంట్‌లో దారుణం
- కోకాపేటలో విషాదం... కుటుంబంలో తీరని శోకం
- నీటితో ఆడుకోవాలని వెళ్లిన బాబు... తిరిగి రాలేదు
- ఒక్క క్షణం అజాగ్రత్త... ప్రాణాన్ని దూరం చేసింది
- కన్నుల్లో వెలుగు... అడుగుల్లో అల్లరి... మాటల్లో ముద్దు...

**నార్సింగి,ఏప్రిల్ 22 డిడి 9 వార్త**

ఇంటి అంతా సందడిగా మార్చే ఒక చిన్నారి బాబు నవ్వు... ఒక్క క్షణంలోనే నిశ్శబ్దంగా మారిపోయింది. కోకాపేటలో జరిగిన ఈ విషాద ఘటన, ఒక కుటుంబాన్ని కాదు... మనసున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. మూడేళ్ల బాబు... నీటితో ఆడుకోవాలని అమాయకంగా పూల్ వైపు వెళ్లాడు. నీరు అంటే పిల్లలకు ఎంత ఇష్టం! ఆడుకుంటే సరదా, నవ్వులు, చిలిపితనం... కానీ ఆ సరదా ఒక్క క్షణంలోనే మృత్యువు ఒడిలోకి నెట్టేస్తుందని ఆ చిన్నారి ఎలా తెలుసుకుంటాడు?

ఆడుకుంటూ అడుగులు వేసాడు... కానీ ఆ అడుగులు జీవితం నుంచి మరణం వైపు తీసుకెళ్తాయని ఎవరూ ఊహించలేదు.

ఇంట్లో ప్రతి మూలలో అతని జ్ఞాపకాలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి.

అమ్మ ఒడిలో కూర్చుని నవ్విన ఆ ముసిముసి నవ్వులు...

నాన్న వేళ్లను పట్టుకుని వేసిన బుడిబుడి అడుగులు...



చిట్టి మాటలతో ఇల్లంతా పండుగలా మార్చిన ఆ బాబు...

ఇప్పుడు కేవలం జ్ఞాపకాలలో మాత్రమే మిగిలిపోయాడు.

"నాయనా... ఒక్కసారి కళ్లు విప్పు" అంటూ తల్లిదండ్రులు విలపిస్తున్న దృశ్యం... రాయి గుండెను కూడా కరిగిస్తుంది.

కంటికి రెప్పలా కాపాడుకున్న ప్రాణం... ఒక్క క్షణం అజాగ్రత్తతో కళ్లముందే జారిపోవడం... ఆ బాధను మాటల్లో చెప్పడం అసాధ్యం





# ప్రజల ఆరోగ్యమె లక్యం.. ఉచిత మెగ వైద్యశిభిరం...!!

- **గిరిజనులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు,,**
- **ఎలాంటివ్యాధులు ఉన్నమెరుగైన వైద్యంతొ తగ్గును,,,**
- **లింగాల సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ అద్వర్యంలొ,,,,,**
- **వైద్యశిభిరానికి హజరైన గిరిజ ప్రజలు,,,,**
- **అడవిలొ ఉండటం మూలంగ ముందస్తుగా మందులు,,,**
- **పస్రాకుచెందిన బాలాజి అస్పటల్ వారిసౌజన్యంతో వైద్య శిభిరం,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఏప్రిల్ 22**

అడవిబిడ్డల ఆరోగ్యాన్ని కాపడటమె లక్షంగా ఆ సర్పంచు తగినవిధంగా శ్రద్ధపెడుతుండటం విశేషంగాఉందంటున్నారు ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలకేంద్రానికి 50 కిలో మీటర్ల దూరంలొ అడవిలొ లింగాల బొటిలింగాల,ఒడ్డుగుడెం,కొడిశల గ్రామాలు ఉన్నవి అలాంటి అడవిగ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడెందుకు సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ ముందుజాగ్రత్తలు తీసుకున్నారు ,,ఉచితవైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయించారు ఇందు లొ బి పి ,షుగర్,బి పి టెస్టింగు ఇంకా ఇతరవ్యాధులను కూడ పరీక్షించారు వైద్యులు గంట మనీషి రెడ్డి, ఎం బావనరెడ్డీ వైద్యసిబ్బంది, స్టాప్ ఎ ఎన్ ఎం లు వైద్యసేవలు అందించెను ఈవైద్యశిభిరానికి లింగాల బోటిలింగాలకొడిశల,ఒడ్డుగూడెం గ్రామాల నుంచి మహిళలలు,,యువకులు,,మగవాల్లు వైద్యశిబిరానికి తరలివచ్చెను వైద్యపరీక్షలు చేయించుకు న్నారు ,ఇప్పుడు ఇచ్చిన మందులు వర్షాకాలం మొత్తానికి పనిచేస్తాయి జాగ్రత్తగా వాడాలని వైద్యులు సూచించెను ఇంత దూరం అడవిలొ రావాలంటె అధికారులు,,వైద్యులు గాని కష్టమె అవుతుంది మీ సర్పంచు ప్రొత్సాహం వలన వచ్చామని, అడవి గ్రామాలు దూరంగా ఉన్నవి అని వైద్యులు తెలిపారు అందుకోసం ముందస్తుగ వేసవిలొ వైద్యశిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇచ్చినమందులను సక్రమంగావాడాలని సూచించెను పస్రాకు చెందిన బాలాజి ఆస్పటల్ వైద్యుల సాయసాకారంతొ ఈఉచితవైద్యశిభిరం ఏర్పటుచేశారు మందులను కూడ ఉచితంగానె పంపిణిచేశారు,



# జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా 50 వ ర్యాంక్ సాధించిన వట్టికొండ లహరి

- **లహరినీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం,బీఆర్ఎస్ నాయకులు**

**బోనకల్,ఏప్రిల్ 22,(డీడీ9 వార్త):**

మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన వట్టికొండ రామకృష్ణ నాగరాణిల కుమార్తె వట్టికొండ లహరి ఖమ్మం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతుంది, లహరి విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2026 సంవత్సరములో ఆల్ ఇండియా 50వ ర్యాంకు సాధించిన సందర్భముగా లహరి తల్లిదండ్రులను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి, కిలారు సురేష్,బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు,మాజీ గ్రామ సర్పంచ్, కొమ్మినేని ఉపేంద్ర వారిని ఘనంగా సన్మానించారు. లహరి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ,రైతు సంఘం మండల కమిటీ సభ్యులు జోని బోయిన గురవయ్య, సిపిఎం ఒకటవ శాఖ రెండవ శాఖ కార్యదర్శిలు కొంగర గోపి మంద వీరభద్రం, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు షేక్ నన్ను సాహెబ్, మండల కమిటీ సభ్యులు నరేష్, శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.





# భద్రాద్రి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటీ సంస్థ ఆధ్వర్యంలో...

- **ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 80 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత.**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న BTPS సిఈ బిచ్చన్న గారు..**

**మణుగూరు.ఏప్రిల్ 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని సీతంపేట ప్రాథమిక పాఠశాలలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఎంప్లాయిస్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పబడిన హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు మారుమూల అటవీ శివారు గ్రామాలైన బోటిగూడెం,బంధగిరినగరం,మడతనకుంట,మారేడుగూడెం,నారాయణపురం,సీతంపేట గ్రామాలకు చెందిన ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నసుమారు 80 మంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను అభ్యసించుటకు ప్రోత్సాహం అందజేయడంలో భాగంగా విద్యా సామాగ్రితో పాటుగా, వారికి ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం లో భోజనం చేయడానికి వారికి ప్లేట్లు,గ్లాసులను అందజేయడం జరిగింది.సీతంపేట ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి భద్రాద్రి పవర్ ప్లాంట్ (బిటిపిఎస్) సిఈ బిచ్చన్న గారు ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థులకు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం విధి నిర్వహణలో పాల్గొంటూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకునే మా భద్రాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులు తమకు దొరికిన కొద్దిపాటి ఖాళీ సమయాన్ని కూడా వృధా చెయ్యకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని ఆయన తెలిపారు. బిటిపిఎస్ ఉద్యోగులు "హెల్పింగ్ హ్యాండ్స్"అనే సేవా సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు లో కూడా ఇలాంటి సమాజ హిత సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఎంఇఓ, మరియు ట్రైబల్ వెల్ఫేర్ హెడ్ మాస్టర్ గారు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, మరియు భద్రాద్రి పవర్ ప్లాంట్ కు సంబంధించిన ఉన్నతాధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# దామోదర్ అన్నని కలిసిన టిఆర్ఎస్ నాయకురాలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

మావోయిస్టు అగ్రనేత దామోదరన్న పోలీసులకు లొంగిపోయిన తర్వాత మొదటిసారి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకురాలు స్వరూపక్క గ్రామానికి చేరుకొని దామోదరన్నను మర్యాదపూర్వకంగా కలిసి అతని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం దామోదర్ అన్నకు శాలువా కప్పి సత్కరించారు.



# ములుగు జిల్లా బీఆర్ఎస్ నేత తాటి కృష్ణ వ్యాఖ్యలు

**మంగపేట ఏప్రిల్ 22డీడీ 9 వార్త**

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తాటి కృష్ణ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో ఉన్న అంశాలను ప్రజలు విశ్వసించరని, అది పూర్తిగా చెత్తబుట్టలో వేయాల్సిన నివేదికేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నిందని ఆరోపించారు. అలాగే, కే. చంద్రశేఖర్ రావు మరియు టి. హరీశ్ రావు మీద కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల మద్దతుతో నైతిక విజయం సాధిస్తుందని తాటి కృష్ణ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయినిగా నిలిచిందని, రైతులకు నీళ్లు అందిస్తున్న ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. రైతులను ఎండబెట్టి వారి ఆత్మఘోష కాంగ్రెస్ పార్టీకి తగులుతుందని హెచ్చరించారు. అలాగే, ఏ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని తాటి కృష్ణ డిమాండ్ చేశారు.

